ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
మంగళవారం,జూలై, 22,2025
పేజీలు : 8

## బంగారం ఇంకెంత పెరుగుతుంది?

**హైదరాబాద్,జూలై,22:** బంగారం ధరలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే తులం (10 గ్రాములు) పసిడి ధర రూ.లక్ష దాటేసింది. అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 3,350 డాలర్ల వద్ద ఉంది. అయితే రాబోయే రోజుల్లో పుత్తడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బులియన్ ధరను నడిపించే అనేక అంశాలు రానున్న రోజుల్లో ఉన్నాయని చెబుతున్నారు. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ఏం మాట్లాడతారు.. అమెరికా, బ్రిటన్, యూరోజోన్ సహా ప్రధాన ఆర్థిక వ్యవస్థల గ్లోబల్ పీఎంఐ డేటా వంటి అంశాలను ట్రేడర్లు నిశితంగా పరిశీలించనున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ-కార్డుల దరఖాస్తు జారీ నిరంతర ప్రక్రియ

### - మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం-
### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి(బీబీనగర్) జులై 21 (ప్రజాదర్బార్) అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు జారి నిరంతర ప్రక్రియ అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలోని పి ఆర్ జి ఫంక్షన్ హాల్ లో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలతో పాటు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేస్తున్నారని అన్నారు. ఈ హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలు విజయవంతంగా అమలు చేశామని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని, వాటి నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని అన్నారు. ఉగాది పండుగ నుంచి ప్రభుత్వ పథకాలతో పేదల కుటుంబాల్లో పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. గత పది సంవత్సరాల్లో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 32,000 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయించడం వల్ల దాదాపు 35 వేల కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా సాగునీటి కాలువల కోసం 500 కోట్ల రూపాయలతో కాలువలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం కాకుండా 56 కోట్ల హెచ్ఎండి నిధులతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, ఇది నిధులలో బీబీనగర్ మండలానికి 16 కోట్లు వెచ్చించడం జరిగిందని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం మహిళల కోసం పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయడం గానీ, ఆర్టీసీ బస్సులను లీజుకు ఇవ్వడం గాని, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడం గానీ, సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇలా ముఖ్యమంత్రి వివిధ ప్రభుత్వ పథకాలను మహిళ కోసం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుభాషిని, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, సంధిగారి బసవయ్య, టంటం లక్ష్మయ్య, దండెం ప్రభాకర్, గోలి నరేందర్ రెడ్డి, బండారి ఆగమయ్యగౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, పండాల రమేష్ గౌడ్, దూడల మధు, గూడూరు నిఖిల్ రెడ్డి, రామస్వామి నివాస్ రెడ్డి, మంగ లింగేష్, సామల





వేణు, టంటం రఘు, బెండే ప్రవీణ్, పంజాల ప్రవీణ్ గౌడ్, గోరుకంటి నరేష్, రోడ్డ శ్రీనివాస్, మహేష్, సప్పిడి సంజీవరెడ్డి, కాసుల మహేష్ గౌడ్, పంజాల గణేష్ గౌడ్, రాళ్ల బండి మహేష్, అప్పారెడ్డి కొండల్ రెడ్డి, వీరు నాయక్, నాగరాజు, రాజేందర్ నాయక్, యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, సోమశివకుమార్, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, సదనందా, వేణు, సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లేబర్ కాలనీలో కారు బీభత్సం..!

### కారు డ్రైవర్‌కు ఫిట్స్ రావడం తో ఘటన..!-పది ద్విచక్ర వాహనాలు ధ్వంసం,ఒకరి కాలు విరిగినట్లు సమాచారం..!








వరంగల్ క్రైమ్, జూలై 21(ప్రజాధర్బార్): వరంగల్‌లోని లేబర్ కాలనీ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన ఓ అనూహ్య రోడ్డు ప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. నర్సంపేట వైపు నుంచి వరంగల్ వస్తున్న టీజి 24 7702 నెంబర్ గల కారు డ్రైవర్‌కు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో నియంత్రణ కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. అదుపుతప్పిన ఆ కారు నేరుగా లేబర్ కాలనీలోని గౌరయ్య డబ్బా పక్కన ఉన్న ఓ పాన్ షాపు ముందు నిలిపి ఉంచిన సుమారు పది ద్విచక్ర వాహనాలపైకి దూసుకెళ్లిందని సమాచారం. ఈ ప్రమాదంలో మూడు నుంచి నాలుగు బైక్‌లు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, మిగిలిన వాటికి స్వల్ప నష్టం వాటిల్లిందాని, అత్యంత ఆశ్చర్యకరంగా, కారు పక్కనే ఉన్న కరెంట్ స్తంభాన్ని తప్పించుకుని, గోడకు బలంగా ఢీకొట్టిందాని తెలిసింది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం, ఈ ప్రమాదంలో కారు కింద పడిన బైక్ పై కూర్చున్న ఓ వ్యక్తికి ఎడమ కాలు విరిగింది. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం అందరికీ ఊరటనిచ్చింది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు కారు వద్దకు పరుగెత్తారు. అక్కడే ఉన్న కోల సాయి తరుణ్ అనే యువకుడు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. కారు లోపల డ్రైవర్ ఫిట్స్‌తో ఉన్నట్లు గుర్తించిన తరుణ్, డ్రైవర్ తలుపు తెరిచి, తన దగ్గర ఉన్న తాళాల్లో ఒకటి డ్రైవర్ చేతిలో పెట్టి, అతడికి కాసేపు అండగా ఉన్నాడు. అంబులెన్స్ రాగానే కారు కింద ఇరుక్కుని ఉన్న వ్యక్తిని అంబులెన్స్‌లోకి ఎక్కించి పంపించినట్లు తరుణ్ వివరించాడు. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ ఎస్సై తంగేళ్ల యాదగిరి తన సిబ్బందిత ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. స్థానిక మిల్స్ కాలనీ పోలీసులు, ఎస్సై మహేష్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడటంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. తమ బైక్‌లు ధ్వంసం కావడంతో వాటి యజమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊహించని ఈ ఘటనతో తాము నష్టపోయామని, తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని కన్నీళ్లు పెట్టుకున్నారూ.

# నెలలు తరబడి వెలగని విద్యుత్ దీపాలు

## ప్రజా దర్బార్ కి కథనానికి స్పందన






ప్రజాదర్బార్
www.prajadarbar.net
Telangana - 21 Jul 2025 - Page 8

బహుళ అంతస్తుల వద్ద మురికి కుంటలు,
అడవిని తలపిస్తున్న ఇళ్ల స్థలాలు

వెలగని వీధి దీపాలు, ఎక్కడికక్కడ చెత్త కుప్పలు

కోతులు కుక్కలు, పాముల భయంతో వణికి పోతున్న మున్సిపాలిటీ ప్రజలు

అశ్వారావుపేట ప్రజా దర్బార్ జూలై 19

అశ్వారావుపేట ప్రజా దర్బార్ జూలై 21:ప్రజా దర్బార్ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన బహుళ అంతస్తులు వద్ద మురికి కుంటలు అడవిని తలపిస్తున్న ఇళ్లస్థలాలు, వెలగని విద్యుత్ దీపాలు పెరిగిపోయిన చెత్తకుప్పలు అనే కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపాలిటీ పరిధి లో ఎక్కడెక్కడ విద్యుత్ లైట్లు వెలగడం లేదో సమాచారం తెచ్చుకొని వెనువెంటనే విద్యుత్ లాంప్లను పునరుద్ధరించారు. అలాగే పేరుకుపోయిన చెత్తకుప్పలను ఇప్పటికే తొలగిస్తున్నామని వర్షాలు పడుతుండటం అందులోనూ సిబ్బంది కొరత ఉండటంతో కొంత ఆలస్యం అవుతుంది అని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. మున్సిపాలిటీ వెనక బజారులో నెలలు తరబడి వెలగని విద్యుత్ దీపాలు ప్రజా దర్బార్ కథనానికి నేడు వెలుగుతో ఉండటంతో బజార్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జిఎంకు అధికారుల సంఘం వినతి



రెబ్బెన : (ప్రజాదర్బార్) ఖైరిగుర ఉపరితల గని వద్ద అధికారుల నిర్బంధాన్ని ఖండిస్తూ బెల్లంపల్లి ఏరియా అధికారుల సంఘం నాయకులు సోమవారం జిఎం విజయభాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 20 వ తేదీ అనగా ఆదివారం రెండవ షిఫ్ట్ కు హాజరైన ఖైరిగుర ఓసి ఆపరేటర్లు అందురు కలిసి మూడవ షిఫ్ట్ కు హాజరయ్యే అండర్ మేనేజర్ లక్ష్మి నారాయణ, రెండవ షిఫ్ట్ మల్లయ్యలను గదిలో నిర్భందించారు. రాత్రి 11: 30 నిమిషాల నుండి 12: 30 నిమిషాల వరకు బయటకు రాకుండా ధర్నా చేశారు. మూడవ షిఫ్ట్ కు హాజరయ్యే అండర్ మేనేజర్ లక్ష్మి నారాయణను పరిశీలనకు వెళ్ళకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు.భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని జిఎం కు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, సంఘం నాయకులు ఉజ్వల్ కుమార్ బెహార, ఉమాకాంత్, శ్రీనివాస రావు, కృష్ణ మూర్తి,వీరన్న, మదీనా బాషా,జె శంకర్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ 23వ నూతన కమిటీ ప్రమాణ స్వీకార వేడుకలు

## లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడిగా సత్యాంజనేయులు సెక్రటరీగా అంజన్ ప్రసాద్, కోశాధికారిగా ఆడెం సత్యనారాయణ



మక్తల్ జులై 21 ప్రజా దర్బార్ మక్తల్ నియోజకవర్గం లయన్స్ క్లబ్ మక్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా సత్యాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. మక్తల్ పట్టణంలోని పట్టం రవి కన్వెన్షన్ హాల్లో 2025-26 సంవత్సరానికి గానూ జరిగిన 23వ లయన్స్ క్లబ్ మఖ్తల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకల్లో భాగంగా అధ్యక్షుడిగా సత్యాంజనేయులు, సెక్రటరీగా అంజన్ ప్రసాద్, కోశాధికారిగా ఆడం సత్యనారాయణ ప్రమాణం చేశారు. కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా హరినారాయణ బట్టడ్, క్లబ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్, క్యాలెండర్ ఈవెంట్స్ చైర్మన్ నాగరాజ్, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ గవినోళ్ల గోపాల్ రెడ్డి, కోచర్ పర్సన్ కాకులారం అశోక్ ,డిస్టిక్ కోనేటర్ ఆత్మారావు ఎట్ కె, పాస్ట్ జడ్జీలు కొండయ్య, ఆశి రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, కడుమూరు శ్రీనివాస్, ఎ.రవి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మెల్విన్ జోన్స్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు చేసిన భరతనాట్య నృత్యప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.గతేడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పాస్ట్ ప్రెసిడెంట్ డివి చారి వివరించారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యులకు డాక్టర్స్ డే సందర్భంగా శాలువా కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఇక వర్షాల కారణంగా మట్టిళ్లలో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు వర్షాలకు తడవకుండా పాలిథిన్ కవర్లను పంపిణీ చేశారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు 600 నోటుబుక్కులను పంపిణీ చేశారు. నూతన లయన్స్ క్లబ్ సభ్యులుగా వాకిటి రమేష్, డాక్టర్ మణికంఠ గౌడ్, డాక్టర్ రాజేష్ గౌడ్ ప్రమాణం చేశారు. నూతన కమిటీతోపాటు జాయింట్ సెక్రటరీగా మామిళ్ళ పృథ్వీరాజ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా టి.నాగరాజు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా కావలి తాయప్ప, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా జయశ్రీ టీచర్, మెంబర్ షిప్ కమిటీ చైర్ పర్సన్ గా కోళ్ల వెంకటేష్, మెంబర్ షిప్ కమిటీ ఉమెన్ చైర్ పర్సన్ గా అరుణ టీచర్, క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్ గా రవికుమార్ గౌడ్, అడ్మినిస్ట్రేటర్ గా వీరేశం, కోఆర్డినేటర్ గా గవినోళ్ల జయపాల్ రెడ్డి, సర్వీస్ చైర్పర్సన్ గా వాదిరాజ్, సేఫ్టీ ఆఫీసర్ గా పాపిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా కట్ట వెంకటేష్, వీఆర్వో గా చంద్రశేఖర్, టెయిల్ ట్విస్టర్ గా అరవింద్, లయన్ టేమర్ గా సాయి జ్యోతి వెంకటయ్య ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ పెద్దలు మాట్లాడుతూ... మెల్విన్ జోన్స్ సారథ్యంలో లయన్స్ క్లబ్ ఏర్పాటై ప్రస్తుతం 200 పైగా దేశాలకు విస్తరించి, లక్షలాదిమంది సభ్యులు ఉన్న అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అని, సేవ చేయడంలో ఉన్న గొప్పదనం అనుభవిస్తే గాని తెలియదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత వరకు ఇతరులకు సేవ చేస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇతర లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఫాస్ట్ ప్రెసిడెంట్, వై.వీరేశం,కర్ని స్వామి, బి. అంబాదాస్ రావు ,రాజశేఖర్ రెడ్డి అంజి రెడ్డి, శరణప్ప, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా అంజప్ప..



మక్తల్ జులై 21 ప్రజా దర్బార్ మక్తల్ నియోజకవర్గం మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా ఒబ్లాపూర్ అంజప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మక్తల్ పట్టణంలోని సంతబజార్ వద్ద ఉన్న బీరప్ప ఆలయం వద్ద తాలూకా కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు దేవరి మల్లప్ప, తంగిడి నాగరాజ్, ఎల్లా లింగ, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాలూకా కమిటీ ఉపాధ్యక్షులుగా జి.నర్సిములు, గోవర్ధన్, రాజు (కున్ని), కార్యదర్శిగా వీరేశ్ (మక్తల్), ఉప కార్యదర్శి గా అమ్మపల్లి నర్సిములు, కోశాధికారిగా నందిమల్ల ఆంజనేయు లు, కమిటీ సభ్యులుగా చేగుంట సిద్ధు, కొల్లూరు నింగప్ప, కొత్తపల్లి శంకరప్ప ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కార్యవర్గంను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాదాసి కురువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

ములుగు, జులై 21(ప్రజాదర్బార్)ములుగు ఏరియా ఆసుపత్రిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత రవిచందర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వర్షాకాలం రావడంతో సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులకు వైద్యులు ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండాలని సూచించారు.రోగుల పట్ల మర్యాదను పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని చెప్పారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను వైద్యం సరిగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులు వైద్యుల సేవలు వినియోగించుకోవాలని అన్నారు.ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాల్లో పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని శానిటేషన్ వారికి సూచించారు.ఆసుపత్రికి కావలసిన పరికరాలు గాని సౌకర్యాలు గానీ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి అందించేలా చేస్తామని హామీ ఇచ్చారు.రోగులకు ఆహారం అందించడం లో లోటులేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,యూత్ నాయకులు రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సంక్షేమ సేవలు

రెబ్బెన : (ప్రజాదర్బార్) సింగరేణి ఉద్యోగుల సంక్షేమ దరఖాస్తులను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని డివైపిఎం ఎస్వి రాజేశ్వర్ రావు సంబంధిత విభాగాల జూనియర్ అసిస్టెంట్లకు సూచించారు. సోమవారం జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, టెర్మినల్ బెనిఫిట్స్ గృహ రుణాల రాయితీ , కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు, ఇతర సంక్షేమ పథకాల పై, ఉద్యోగుల గైర్హాజరు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైపిఎం ఎస్వి రాజేశ్వర్ రావు గనులు డిపార్ట్మెంట్ల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు కారణాలను తెలుసుకున్నారు సంబంధిత దరఖాస్తు దారులకు నిత్యం సమాచారం అందిస్తూ జాప్యానికి కారణాలు తెలుసుకుని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేసి జీరో పెండింగ్ ఏరియాగా బెల్లంపల్లిని నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారులు ఎం శ్రీనివాస్, డి ప్రశాంత్, సంక్షేమ అధికారి రజినికుమార్, జూనియర్ అసిస్టెంట్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి పథకానికి రేషన్ కార్డు కీలకం:కలెక్టర్

## వీర్నపల్లి మండలంలోని లబ్ధిదారులకు వీర్నపల్లి రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ



వీర్నపల్లి, జూలై 21, ప్రజాదర్బార్ ప్రతినిధి:ప్రతి పథకం అమలులో రేషన్ కార్డులు అత్యంత కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వీర్నపల్లి రైతు వేదికలో వీర్నపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కలెక్టర్, ప్రజాప్రతినిధులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వీర్నపల్లి మండలంలోని అర్హులైన 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 975 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూఎస్పిసి దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయండి

## - టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



టేకులపల్లి, జూలై21, ప్రజాదర్బార్: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో దశలవారి పోరాటాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్ పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించాలని, ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే ఐదుగురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలలో కనీసం రెండు ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పిసి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. దశల వారి పోరాటం మొదటి దశగా జూలై 23, 24 తేదీలలో మండల కేంద్రాల్లో అధికారులకు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని, రెండవ దశలో ఆగస్టు 1న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని, మూడవ దశలో భాగంగా ఆగస్టు 23న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మూడు దశల పోరాటంలో జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000, వ్యవసాయ కూలీలందరికీ తక్షణమే అమలు చేయాలి

## ఏ.ఐ.పి.కే.ఎం.ఎస్ డిమాండ్




నారాయణపేట జిల్లా ప్రతినిధి,జులై 21,ప్రజా దర్బార్:అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించారు. జిల్లా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఏఐపీకె ఎం ఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీమ్,జిల్లా కార్యదర్శి ప్రశాంత్ వ్యవసాయ కూలీలకు ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయ కూలీలకు సమగ్రంగా కనీస వేతనాలు చట్టం చేయాలని,అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులో పెన్షన్లు కూలీలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 రూపాయలను ఇస్తామని హామీ ఇచ్చారు.అధికారాన్ని చేపట్టి ఏడాదిన్నర పూర్తయిన తరుణంలో ఒకవైపు సంబరాలను జరుపుకుంటున్న ప్రభుత్వం వ్యవసాయ కూలీలను విస్మరించిందన్నారు. మార్చిలో జరిగిన ప్రజా పాలనలో అర్హులు నుండి దరఖాస్తు చేసుకున్న విచారణ అర్హతను గుర్తించకుండా ఉపాధి హామీ కార్డు ఉండి పనిచేసిన వారికి లింకు చేయడంతో భూమిలేని వలస కార్మికులు పొట్ట చేత పట్టుకొని ఇల్లు వదిలిన వ్యవసాయ కూలీలకు అన్యాయం జరిగిందన్నారు.సమగ్ర వ్యవసాయ పనుల్లో వ్యవసాయ కూలీలుభూమి కలిగిన మూడు ఎకరాల లోపు ఉన్న వ్యవసాయ కూలీలు ఏడాది పొడుగునా వ్యవసాయ కూలీలు గానే బ్రతుకుతున్నారన్నారు. వీరందరూ పథకాన్ని పొందలేకపోతున్నారు.కావున మూడు ఎకరాల లోపు భూమి కలిగిన వ్యవసాయ కూలీలందరికీ గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12,000 రూపాయలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరొక హామీలో పెన్షన్లను రెట్టింపు చేసి ఇస్తామన్న హామీ నిలబెట్టుకో లేదన్నారు.కొత్త పెన్షన్లు ఊసే లేదని వాపోయారు.ప్రజా ప్రభుత్వం అంటూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల నుండి లబ్ధిదారులను ఎంపిక చేయడం వల్ల పలు పథకాల్లో అర్హులను గుర్తించడం లేదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయని పక్షంలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు ఒకటి నుండి గ్రామాల్లో ప్రచారం,10 నుండి మండల కేంద్రాల్లో ధర్నాలు,సెప్టెంబర్ 5 నుండి జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులందరినీ సంఘటిత పరిచేందుకై గ్రామ మండల జిల్లా స్థాయిలో సంస్థాగత సభలు నిర్వహిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ఉన్న ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి అందించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ సీజన్ కావడం వల్ల రైతాంగానికి మిగిలిపోయిన రైతుల రుణమాఫీని పూర్తిచేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా బ్యాంకులు రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభమైన దశలో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ నష్టపరిహారం పెంచాలని పలు మండలాల్లో జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేస్తున్న రైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామన్నారు. నిర్వాసితుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు %% చెన్నప్ప,జి వెంకట్ రాములు,హాజీ మలంగ్ జిల్లా కార్యవర్గ సభ్యులు,సభ్యులు అంబటి నరసింహులు, వెంకటేష్,నర్సింలుపాల్గొన్నారు.

## మర్పల్లి ఎస్సైగా రఉఫ్ పదవి బాధ్యతలు స్వీకరణ.



మర్పల్లి జూలై 21. ప్రజా దర్బార్. వికారాబాద్ జిల్లా మర్పల్లి ఎస్ఐగా రఉఫ్ ఆదివారం నాడు పదే బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పనిచేసిన ఎస్ఐ. గఫార్ వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా మర్పల్లికి వచ్చిన ఎస్ఐ. రఉఫ్ గతంలో బొంరాస్పేట్ ఎస్ఐగా విధులు నిర్వహించారు. మర్పల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యటనకు కృషి చేస్తానని, అలాగే ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## గుర్తుతెలియని శవం ఆచూకీ లభ్యం - ఎస్సై అచ్చ కమలాకర్

గోవిందరావు పేట, జులై (ప్రజాదర్బార్):మండలంలోని గుండ్ల వాగు ప్రాజెక్టులో అనుమానాస్పద స్థితిలో మునిగి చనిపోయిన వ్యక్తి శవం ఆచూకీ లభ్యమైనట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. స్థానికుల ద్వారా సోమవారం మృతుడి విషయం వెలుగులోకి రావడం జరిగింది. వరంగల్ జిల్లా ఎనుమాముల గ్రామానికి చెందిన ఈసంపల్లి మణికుమార్ (26) ఎలక్ట్రీషియన్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత గురువారం ఉదయం తండ్రి మందలించాడనే కోపంతో ఇంట్లోంచి వెళ్లి మణికుమార్ తిరిగి రాలేదని, శనివారం తన చెల్లెలు రాణికి ఫోన్ చేసి, “నాకు బ్రతకాలని లేదు, నేను చనిపోతున్నా, అందరూ మంచిగా ఉండండి” అని చెప్పి, కుటుంబసభ్యులు, స్నేహితులకు కూడా అదే సందేశం చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడన్న సమాచారం మేరకు కుటుంబ సభ్యులు మణికుమార్ ఆచూకీ కోసం వెతుకగా సోమవారం ఉదయం పస్ర శివారు వద్ద గల గుండ్ల వాగులో గుర్తుతెలియని శవాన్ని చూసి గ్రామ ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు.వారు అక్కడికి వచ్చి మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేయగ కుటుంబ సభ్యులు శవాన్ని మణికుమార్దేనని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం అనంతరం పోలీస్ లు మృతదేహాన్ని కుటుంబసభ్యులకి అప్పగించారు.



# 24న మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్

**- నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి- వెలుగుమట్ల అర్బన్ పార్కులో సాగునీటి పైప్ లైన్ వేయాలి - ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి- ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**

ఖమ్మం ప్రతినిధి, జూలై 21 (ప్రజాదర్బార్) : రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీన ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.

ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని




పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

## ఘనంగా ఫలారం బండి ఊరేగింపు



అల్వాల్, జూలై 21 (ప్రజాదర్బార్) : అల్వాల్ పట్టణ పరిధి జేకే కాలనీలో సోమవారం బోనాల పండుగ రెండవ రోజు సందర్భంగా జెకె కాలనీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో అమ్మవారికి ఫలహారం బండి తీశారు. పోతురాజుల విన్యాసాలతో, బ్యాండ్ వాయిద్యాలతో పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మి కాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో శ్రీశైలం యాదవ్, సర్వేశ్ యాదవ్, దిడ్ల స్వామి, వి వి రావు, దేవేందర్, స్థానికులు పాల్గొన్నారు.

## సొంత నైపుణ్యం.. వస్త్రాల్లో వైవిధ్యం

సిరిసిల్ల: ఒక ఆలోచన.. ఆ వృత్తిలో పని చేసేవారందరికీ ఉపయోగపడితే స్ఫూర్తిగా నిలుస్తుంది. బతుకమ్మ చీరల డిజైన్లపై పని చేసిన అనుభవంతో కాటన్ చీరలు నేస్తున్నారు. నెల రోజుల క్రితం సిరిసిల్లలో ఒకటి, రెండు మగ్గాలపై ప్రారంభమైన ఉత్పత్తులు, పలు రకాల డిజైన్లతో వంద మగ్గాలకు చేరుకున్నాయి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నేతన్నలు తమ నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. సొంత ఉత్పత్తులతో మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని 30 వేల మరమగ్గాల్లో 14 వేల మగ్గాలకు డాబీ, జకార్డు పరికరాలు ఉన్నాయి. వీటికి కొద్దిపాటి మార్పులు చేసుకుంటే చాలు. పాలిస్టర్ నుంచి పట్టువస్త్రాల వరకు చాలా రకాలు ఉత్పత్తి చేయొచ్చు. సిరిసిల్లలో అలాంటి నైపుణ్యాలున్న నేతన్నలకు కొదువలేదు. ఏడాది క్రితం పాలిస్టర్ నూలుతో బతుకమ్మ చీరలు నేసిన మరమగ్గాలపై ప్రస్తుతం కాటన్ చీరలు నేస్తున్నారు. మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉంది. అందులోనూ వందశాతం కాటన్, సిల్కు నూలు, జరీ అంచులో డిజైన్లు ఉన్నవి మగువలను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. గద్వాల, పోచంపల్లి, ధర్మవరం వంటి ప్రాంతాలు కాటన్ చీరల ఉత్పత్తులకు ప్రసిద్ధి. సిరిసిల్ల, తంగళ్లపల్లిలోని నేతన్నలు హైదరాబాద్, కర్ణాటక, చెన్నై, చీరాల, చిలకలూరిపేటలోని వస్త్ర వ్యాపార సంస్థల నుంచి ప్రత్యేకంగా చీరల ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు. సుమారు 50 నుంచి 100 మగ్గాలపై వివిధ రకాల డిజైన్లతో వీటిని ఉత్పత్తి చేస్తున్నారు. డిజైన్ల కోసం డాబీ, జకార్డు అమర్చిన మరమగ్గాలకు కొద్దిపాటి మార్పులు చేసుకుంటున్నారు. ఎప్పుడూ ఒకే రకమైన వస్త్రోత్పత్తులతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గి పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్పత్తిలో వైవిధ్యాన్ని చూపాలి. జిల్లా పరిశ్రమలో తొలుత బతుకమ్మ చీరలకు జరీ అంచులు, డిజైన్లు వచ్చినపుడు ఆసాములు, కార్మికులు ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది పూర్తిగా కాటన్, సిల్కు నూలు కాబట్టి కార్మికుడు రెండు మగ్గాలపై మించి పని చేసే పరిస్థితి ఉండదు.

# నిధులు వస్తే అభివృద్ధి కానీ-నిధులు వస్తే కమిషన్లు కావు తెలుసుకో.. కమిషన్ రాజు.......

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుపై విరుచుకుపడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ .సూరంశెట్టి కిషోర్

మధిర జులై 21 ప్రజా దర్బార్ న్యూస్ మధిర నియోజకవర్గానికి 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి కొరకు పట్టుమని పది రూపాయలు తీసుకురాని మాజీ నాయకుడు కమిషన్ రాజు మాట్లాడుతూ ,మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు రోడ్లను పగలగొట్టి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రైనేజీ సిస్టంను సిద్ధం చేస్తుండగా, సీసీ రోడ్లు పగలగొట్టారు, విరగగొట్టారు, తారురోడ్లు పగలగొట్టారు, గుంటలమయం చేశారు అంటూ ఓ అమాయకపు మాటలు మాట్లాడుతున్నటువంటి కమిషన్ రాజు అభివృద్ధి అంటే పాడైపోయిన రోడ్లు పగలగొట్టి నూతన రోడ్లు నిర్మించే దశలో గుంటలు పడతాయి, రోడ్లను విస్తరణ జరుగుతాయి డ్రైనేజ్ సిస్టంను ఏర్పాటు చేసుకునే క్రమంలో రోడ్లు పగలగొడతారు, ప్రజలకు కొంత అసౌకర్యం గా ఉంటుందని మీకు తెలియకపోవచ్చు ! ఎందుకంటే ఈ పది సంవత్సరాల మీరు అటువంటి పనులు చేయించలేదు ,మీరు నిధులను తేలేకపోయారు ,పనులు చేయించలేకపోయారు. కేవలం కొద్దో గొప్పో నిధుల్లో కమిషనర్లు మాత్రమే తీసుకోగలిగారు. అందుకనే కమిషన్ల గురించి బాగా మాట్లాడుతున్నారు . నిజంగా మీరు అద్భుతమైనటువంటి ఇంజనీర్? అయితే పాలనపై మంచి పట్టు ఉంటే !మీ నాయకుడు కేసీఆర్ లాగానే గుంటలు తీయకుండా కాళేశ్వరం బ్యారేజ్ కట్టినట్టు రోడ్డు పగలగొట్టకుండానే నూతన రోడ్లు వేపించండి. డ్రైనేజ్ సిస్టం కొరకు రోడ్లు పగలగొట్టకుండానే డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసేటువంటి యంత్రాలను నువ్వు మీ కేసీఆర్ కనిపెట్టి ఉంటే అటువంటి యంత్రాలను ప్రవేశపెట్టండి అభివృద్ధి చేయడం చేతగాక నిధులు



తేవడం చేతకాక ప్రజలు మిమ్ములను తిరస్కరించి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులు గౌరవ శ్రీ లిమల్లు భట్టి విక్రమార్కలి గారిని ప్రజలు నాలుగో సారి కూడా అఖండ మెజార్టీ కట్టబెట్టి పరిపాలించే అవకాశాన్ని కల్పించారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మదిర నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు 4వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి ముదిగొండ మండలం నుంచి ఎర్రుపాలెం మండలం వరకు రోడ్లు విస్తరణ ఇంటిగ్రేటెడ్ స్కూలు 100 పడకల ఆసుపత్రులు మధిరలో అత్యాధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తూనే మరోపక్క సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఈ రోజున లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఇవన్నీ ఇచ్చుకుంటూ సగటు పేదవాడు కూడా ఆనందపడే విధంగా ప్రజా రంజకంగా పరిపాలన కొనసాగిస్తుంటే దానిని చూసి ఓర్వలేని నువ్వు కమిషన్ల గురించి రోడ్లు గుంట్ల గురించి మాట్లాడుతున్నావు అసలు నీకు నియోజకవర్గం గురించి కానీ మదిర లో జరిగే అభివృద్ధి గురించి గానీ మాట్లాడే అర్హత నీకు ఉందా ఒకసారి మత్తులో నుంచి బయటికి వచ్చి ఆలోచించి ఇంకొకసారి మాట్లాడు ఇష్టం వచ్చినట్లు నోరు ఉంది కదా అని మాట్లాడితే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాట రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య ఆవుల కిరణ్ కుమార్ సంపసాల రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు దొండపాటి లక్ష్మీనారాయణ పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# కళావైభవాన్ని చాటిన అల్ఫోర్స్ “నయా” సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రజాదర్బార్, కరీంనగర్:విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి దేశరాజపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో “నయా” పేరుతో ఏర్పాటు చేసిన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని,కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించిన పలు పోటీ పరీక్షలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శిం చిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు– ప్రధానంగా విద్యార్థి జీవితం విలువైనది రా ! నాటిక మంత్ర ముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సాగర్ జలాలు వెంటనే విడుదల చేయాలి

## - రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



ఖమ్మం ప్రతినిధి, జూలై 21 (ప్రజాదర్బార్) : సాగర్ ఆయకట్టు లో వరి నాట్లు పూర్తి చేయుటకు సాగర్ జలాలు విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు రైతులు సాగర్ జలాలు వస్తాయనే ఆశతో వర్షలకు వరి నారుమళ్లు పోసి నాట్లు వేయటకు సిద్ధం అవుతున్నారన్నారు. సకాలంలో సాగర్ జలాలు విడుదల చేసి వానాకాలం వరి పంట సాగర్ ఆయకట్టు లో పండించేందుకు జిల్లా మంత్రులు మరియు జిల్లా కలెక్టర్ ఇతర ఇరిగేషన్ అధికారులు తక్షణమే చోరవ చూపాలన్నారు. పంటల సీజన్ ప్రారంభం అయినందున జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సొసైటీలలో యూరియా నిల్వలేకపోతే రైతులు ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు సిండి కేట్‌గా మారి కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తారు. దీని వల్ల సరైన సమయంలో పంటలకు యూరియా వేయలేని పక్షంలో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉ ందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశాలనీతిని పరిగణలోకి తీసుకొని సకాలంలో అవసరమైన మేరకు రైతులకు యూరియా అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. అధికారులకు వస్తే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ హామీ అమలులోకి వచ్చేసరికి గ్రామాల్లో కొద్దిమందికి మాత్రమే ఇండ్లను కేటాయించి వందలాది మది లబ్ధిదారులను వదిలేసిందన్నారు. అవి కూడా రాజకీయ జోక్యంతో అధికార పార్టీక చెందిన నేతలు వారి యొక్క అనుచర వర్గాలకు ఇండ్లను కేటాయింపు చేసుకుంటున్నారని వారన్నారు. ఇండ్ల కేటాయింపులు రాజకీయ జోక్యం సరికాదన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అనేక సంక్షేమ పథకాలను ప్రకటించిందని ఆచరణలో చూస్తే వాటి అమలులో అలసత్వం వహిస్తుందని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీటిని అమలుకు పూనుకోవాలని అన్నారు. ఆగస్టు 12 నుండి సెప్టెంబర్ 12 వరకు పార్టీ మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, బండి పద్మ బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావుతో పాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హాజరైనారు

# శ్రీరామ్ నగర్ లో ఘనంగా బోనాలు, తొట్టెల పండుగ



శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో బలరాం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ఎ బ్లాక్ అధ్యక్షులు బలరాం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శ్రీరామ్ నగర్ లోని అన్ని అమ్మవారి ఆలయాలలో కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగిందని అన్నారు. కాలనీ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు చాంద్ పాషా, రమేష్ యాదవ్, రాజమోహన్రావు, ఎల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, కృష్ణ యాదవ్, సుబ్బయ్య, వెంకట్రామయ్య, వెంకటేష్, విజయ్ కుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సన్నీ యాదవ్, నాగరాజు యాదవ్, అశోక్, వెంకటేష్, ఎర్వా గణేష్ యాదవ్, సాంబయ్య, పీరయ్య, సందీప్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అధికారుల తీరు పై మంత్రి పొంగులేటీ సీరియస్

భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి జులై 21.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భాస్కర్ గడ్డలో నిర్మించిన 416 డబుల్ బెడ్ రూంలను సోమవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. గృహ యజమానులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన వస్త్రాలు అందజేశారు. అయితే మంత్రి వస్త్రాలు అందిస్తున్న క్రమంలో ఓ అధికారి తాను కూడా తెచ్చిన వస్త్రాలు అందిస్తూ ఫోటోలకు ఫోజులిస్తుండటంతో అత్యుత్సాహాన్ని చూసిన మంత్రి నేరుగా తమరు ఎవరు అని వివరాలు అడిగితెలుసుకుని ఇదే పద్దతని జిల్లా బాస్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మంత్రులు వస్తున్న సమాచారర్ రూం ఇండ్లు అపరిశుభ్రంగా ఉంచడం, లబ్దిదారులకు ముందుస్తు సమాచారం ఇవ్వకపోవడం, కనీసం పాలు పొంగించే ఏర్పాట్లు కూడా చేయకపోవడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.అంతేకాక సదరు జిల్లా అధికారి విషయంపై జిల్లా కలెక్టర్ మందలించడం జరిగింది.



# అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో ఐక్యతను, భక్తి శ్రద్ధలను పెంపొందిస్తాయి

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయియన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకుల ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మియాపూర్ బోనాల మహోత్సవాల్లో వైయుకె చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్





శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మియాపూర్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మ తొట్టెల శోభాయాత్ర %–% మీసేవా ప్రభుత్వ పాఠశాల రోడ్, మియాపూర్: ఆర్గనైజర్ల ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్, రాంచందర్ గౌడ్, శరత్, వంశీ, వినోద్, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, తులసి, అభిజీత్, సతీష్, సింహాచలం తదితర యువజన నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దినేష్ గౌడ్ ఆధ్వర్యంలోని మియాపూర్ యూత్ వింగ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఇది మియాపూర్ ప్రజల ఐక్యతను, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించింది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బండి రమేష్ గారు, యలమంచి ఉదయ్ కిరణ్ గారు, శరత్, ఎంఆర్‌కే చౌదరి, వంశీ, వినోద్, తులసి, ప్రవీణ్, రత్నచారి, నాగసాయి, సతీష్, అభిజీత్, వాసు, సింహాచలం తదితరులు సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. మియాపూర్ గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవం ఘనంగా సాగింది. టీఎన్ నగర్ బోనాల సంబరాలు శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం: టీఎన్ నగర్ నిర్వాహకులు సంజయ్, నరసింహులు, బాబు, మాహి, అశోక్, ప్రవీణ్, కాశి, రాజేశ్ ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్, రత్నాచారి, నాగసాయి, తులసి తదితర యువజన సభ్యులతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ బోనాలతో, కోలాటలతో, అమ్మవారి పాటలతో తెలంగాణ జానపద సాంప్రదాయాలకు జీవం పోసారు. మన తెలంగాణ సమైక్యతకు, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచింది. "బోనాలు అనేవి మన సంస్కృతి సంపదకు నిలువెత్తు గుర్తింపు. ఈ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడమే కాదు, సమాజంలో ఐక్యతను, సేవా ధర్మాన్ని చాటే సందర్భం అన్నారు. మియాపూర్ జనరల్ సెక్రటరీ %ఽ% ట్రస్టు చైర్మన్‌యలమంచి ఉదయ్ కిరణ్ అందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలు



మెట్పల్లి జూలై 21 సోమవారం (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా మెట్పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు జువ్వాడి భవన్ లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టిలింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజయ్య కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మోత్కూర్ రాధిక వార్డు ఇన్చార్జులు రాజగోపాల్ బుర్ర మహేందర్ జాకీర్ కరిపెల్లి అజయ్ రెడ్డి కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆకుల రాము చేపూరి దొంతుల వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలి

హైదరాబాద్, జూలై 21 (ప్రజా దర్బార్) : కారోబర్, బిల్ కలెక్టర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జేఏసీ నాయకులు మామిడాల నరసింహులు యజ్ఞ నారాయణ, బింగి గణేష్, సాదుల శ్రీకాంత్, బాలరాజు పాల్గొని మాట్లాడారు. జీవో 51 నుంచి కారోబార్, బిల్ కలెక్టర్ మినహాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని త్వరలో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను ఆహ్వానించినట్లు తెలిపారు. జేఏసీ రాష్ట్ర మీడియా మీడియా ఇంచార్జ్ తెలుకుంటి మురళి, నేతలు, అయా జిల్లా నుంచి వచ్చిన జేఏసీ చైర్మన్లు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు సుమారు వందకు మందికిపైగా పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి. వికలాంగులు ఒంటరి వితంతువు ఒంటరి పింఛన్ వెంటనే అమలు చేయాలి




ఆమనగల్ ప్రతినిధి జూలై 21 ప్రజా దర్బార్.జిల్లా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని శ్రీలక్ష్మి గార్డెన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో నెరవేర్చినవి పదవి రాగానే పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అమలు చేయనందున నాయకులతో సన్నాహామహాసభ నిర్వహించారు ఎంతో కష్టపడి 75 రూపాయల పింఛన్ నుండి 2000 పింఛన్ వరకు వికలాంగులు వృద్ధులు ఒంటరి స్త్రీల పింఛను అమలు చేయడం జరిగినది సభలో బీద ప్రజల కొరకు నిరుపేద కుటుంబాల కొరకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి నుండి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి కెసిఆర్ ముఖ్యమంత్రి ప్రజల నుండి వారికి తీసుకొచ్చి విజయం సాధించడం జరిగినదని సభలో ఆయన తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్ట్ లో 2000 నుండి 4000 వరకు ఆసరా పింఛన్లు వికలాంగ పింఛన్లు 4000 నుండి 6000 వరకు అమలు చేస్తానందున చేయనందుకే ఈ సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినదని 19 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వీరి యొక్క పింఛన్ డబ్బులు 20వేల కోట్ల రూపాయలు నామం చేసిందని వారు ఆరోపించారు కచ్చితంగా అమలు చేయాల్సినటువంటి ఆసరా పింఛన్లను వికలాంగుల పింఛన్ చేయాలని అమలు చేయాలని చెయ్యని పక్షంలో హైదరాబాదులో హైదరాబాదులో ఆగస్టు 13న పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించబడుతుందని వారు అన్నారు ఎమ్మార్పీఎస్ మండల జిల్లా నాయకులు నరసింహ రాగం ఉపేందర్ జిల్లా నాయకులు కిరణ్ పులి కంటి మైసయ్య రామచంద్రయ్య శ్రీనివాస్ మహేష్ శ్రీకాంత్ వికలాంగుల నాయకులు సలీం నరసింహ జంగయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## సర్కారు వైద్యం.. అందనంత దూరం!

ఖమ్మం :ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 2023లోని పరిస్థితులపై కేంద్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఇటీవల వెలువరించిన 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా' నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. వేధిస్తున్న సిబ్బంది కొరత భద్రాద్రి జిల్లాలో వైద్యులు, సిబ్బంది కలిపి 490 మంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా 316 మంది పనిచేస్తున్నారు. ఆరు సీహెచ్‌సీల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల దంత వైద్యులు, గైనకాల జిస్టులతోనే నెట్టుకొస్తున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం అందించండి : ఇల్లందు డిఎస్పీ చంద్రభాను





భద్రాద్రి కొత్త గూడెం జూలై 21 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ మరియు విజ యలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలలో సోదాలు నిర్వహించారు. ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు,52 బైకులను సీజ్ చేసి జరి మానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గారి సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారా నికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయ డమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ డతాయని తెలి యజేసారు. కాలనీ వాసు లందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు ని యంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి భవిష్యత్తును నిర్మించండి

## - జమాతే ఇస్లామిక్ హింద్ విజ్ఞప్తి- పది లక్షల మొక్కలు నాటడమే సిఐఓ లక్ష్యం

## - విలేకరుల సమావేశంలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సభ్యులు




ఖమ్మం ప్రతినిధి, జూలై 21 (ప్రజాదర్బార్) : "చేతులు మట్టిలో – దేశభక్తి హృదయాంలో" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా మిషన్ ప్లాంటేషన్ లో భాగంగా జమాతే ఇస్లామిక్ హింద్, చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జమాతే ఇస్లామిక్ హింద్( సిఐఓ) అధ్యక్షురాలు ఆస్మా అంజుమ్, సెంట్రల్ అధ్యక్షురాలు ఆస్వియా అంజుమ్ లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొక్కలు నాటాలనే సంకల్పంతో ఒక మంచి సామాజిక కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే లక్షలాది మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి భవిష్యత్తును నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ చిన్నారులు మాట్లాడారు. మొక్కను స్నేహితునిగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు. అది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అది పర్యావరణానికి, సమాజానికి ఎంతో మేలన్నారు. తమ వంతు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ చిన్నారులు ఒక యజ్ఞంలా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఓ నాయకురాలు పాయిజ, నజియా, హుస్సేన్ బి, పర్జన, సుల్తానా, ఫాతిమా, సరిహ, అబ్దుల్, అక్ష, అజ్మన్, సమీరా, గౌస్య, ఇక్బాల్, అసిఫా, లిజ, ముస్ఫర, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలోనూ హద్దుల్లేని ఆక్రమణలు!

జనగామ:భవిష్యత్తరాలకు తరగని ఆస్తులుగా ఉ ండాల్సిన చెరువులు, కుంటలు కావేవి కబ్జాకు అనర్హమన్నట్లు అక్రమార్కుల చెరలో విలవిలలా డుతున్నాయి. జిల్లాలో పెరుగుతున్న పట్టణీకరణతో భూములకు డిమాండ్ పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు, సమీప మండల కేంద్రాలు, గ్రామాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లోని చెరువులను చెరబడుతున్నారు. చెరువులు, కుంటల శిఖాలతో పాటు, ఎఫ్టీఎల్, బఫర్జోన్లలో యథేచ్ఛగా వెంచర్లు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇది ఆయా శాఖల అధికారులకు, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు కాసులు కురిపిస్తున్నందునే నోరు మెదపడం లేదనే విమర్శలున్నాయి. హైదరా బాద్లో జలవనరులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కొరడా ఝుళిపి స్తున్న 'హైడ్రా' మాదిరి జనగామకూ అవసరమని ప్రజలు కోరుతు న్నారు. పురపాలికలు, నగరపాలికల పరిధిలో నీటివనరుల పరిరక్షణకు శిఖం, ఎఫ్టీఎల్, బఫర్జోన్ల హద్దులను గుర్తించి, రక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మూడు మాసాల క్రితం పురపాలక శాఖ సంచాలకులు ఆదేశించినా, పట్టణంలో కాగితాలకే పరిమితమ య్యాయి. జిల్లా కేంద్రంలోని ఏకైక రంగప్ప చెరువు రెవెన్యూ రికార్డులను అనుసరించి మొత్తం 32.08 ఎకరాల శిఖంతో విస్తరించింది. శిఖం ఆక్రమణకు గురైందనే ఫిర్యాదులపై గతంలో హల్చల్చేసి వదిలేశారు. ఈ చెరువుకు శామీర్పేట నుంచి వచ్చే వరద ప్రవాహ మార్గంలోను, చెరువు కట్ట చుట్టు, పరిసరాల్లో చెరువు నిండితే నీరు రంగప్పచెరువు, బతుకమ్మకుంట, గార్లకుంట శిఖం, ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలు, నిర్మాణాలపై అప్పటి అదనపు కలెక్టర్ ఓజే.మధు కొరడా ఝుళిపించారు. నిర్మాణాల కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. ఆయన బదిలీ, రాజకీయ వత్తిళ్లతో వెనక్కి తగ్గారు.

# రాజకీయ నాయకుల భాషపై గుత్తా అసహనం

**హైదరాబాద్,జూలై,21:**ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపుకోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, ఇప్పటికైనా నా యకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. 'ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలి' అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.